

ఖానాపూర్ : మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి నర్సాగౌడ్



ఖానాపూర్‌రూరల్ : పాత తర్లపాడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

# కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలి



లక్కారంలో కుండలను పరిశీలించి ఓట్లు అడుగుతున్న నాయకులు

ఖానాపూర్, నవంబర్ 16 : నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు ఓటుతో తగిన బుద్ధిచెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి అమరవేణి నర్సగౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఖానాపూర్‌లోని ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ, 60 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు చేసిందేమీ లేదని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ర్టాన్ని అభివృద్ధిలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలుస్తుంటే, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మాయమాటలు చెబుతూ ఓట్లను దండుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భూక్యా జాన్సన్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు రాజేందర్, కిశోర్, శ్రీనివాస్, సురేశ్, రాజన్నపాల్గొన్నారు.

**ఖానాపూర్ మండలంలో..**

ఖానాపూర్ రూరల్, నవంబర్ 17 : మండలంలోని పలు గ్రామాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా భూక్యా జాన్సన్ నాయక్‌ను గెలిపించాలని పేర్కొన్నారు. పాత తర్లపాడు సర్పంచ్ పడిగెల సునంద శేఖర్, ఉపసర్పంచ్ బొంత చిన్న బాపు పాల్గొన్నారు.

**ఉట్నూర్ మండలంలో..**

ఉట్నూర్ రూరల్, నవంబర్ 17 : లక్కారంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్సుకోల తిరుపతి నాయకులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఉప సర్పంచ్ కోల సత్తన్న, వార్డు సభ్యుడు భూమన్న, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు దూట మహేందర్, నాయకులు కోడి బలవంత్, భక్తు రాజన్న, మక్బుల్, రంజనా బాయి, బబిత, పోసక్క, ముంజం గంగేశ్వర్, వసంత్, గంగరాజు, సాజిత్ సిద్ధిఖీ, కరాడి మల్లయ్య, రాంప్రసాద్, విజయానంద్, అజ్జు, అలీమ్, సుధీర్ ఉన్నారు.

## ప్రజా సేవకే నా జీవితం అంకితం

**ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్**



మాట్లాడుతున్న జాన్సన్ నాయక్

జన్నారం, నవంబర్ 17 : ప్రజా సేవకే నా జీవితం అంకితమని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యాజాన్సన్ నాయక్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా జన్నారంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగించారు. జన్నారంలో చాలా సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. 45 ఏండ్ల పాలనలో ఖానాపూర్ నియోజవర్గం అభివృద్ధికి నోచుకోలేదని, జన్నారం మార్కెట్ ఏరియా అని, కాంగ్రెస్ పాలనలో కవ్వాల్ టైగర్ జోన్ తీసుకురావడంతో ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని చెప్పారు. జన్నారం ప్రస్తుతం గ్రామ పంచాయతీగా ఉందని, దీనిని మున్సిపాలిటీగా చేయాలని, ఐటీఐ కళాశాలకు పక్కా భవనం నిర్మించాలని, డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని, 132 కేవీ సబ్ సేష్టన్ మంజురు చేయాలని కేటీఆర్‌ను కోరారు. బతికున్నంత కాలం పుట్టిన గడ్డకు సేవ చేస్తానని, కారు గుర్తుకు ఓటేసి గెలిపించి సీఎం కేసీఆర్, మంత్రి రామన్నకు బహుమతిగా ఇవ్వాలని ప్రజలను కోరారు.



ఖానాపూర్ : మంత్రి కేటీఆర్ ఆశీర్వాద సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఖానాపూర్‌రూరల్ : సభకు బయలు దేరుతున్న మస్కాపూర్ బీఆర్ఎస్ నాయకులు



పెంబి : సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

# కేటీఆర్ సభకు తరలిన శ్రేణులు

- నియోజకవర్గ వ్యాప్తంగా కదిలిన నాయకులు, జనం
- జాన్సన్‌నాయక్ గెలుపు ఖాయమని ధీమా

ఖానాపూర్, నవంబర్ 16 : నియోజకవర్గంలోని జన్నారం మండల కేంద్రంలో జరిగిన కేటీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు శుక్రవారం ఖానాపూర్ నుంచి బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. 1, 2, 3, 9 వార్డుల నుంచి కౌన్సిలర్ల ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. కౌన్సిలర్ కావాలి సంతోష్, ఏఎంసీ మాజీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్, ఏఎంసీ వైస్ చైర్మన్ గంగాధర్, ద్యావతి రాజేశ్వర్, గుగ్గిళ్ల రాజేందర్, బక్కశెట్టి కిశోర్, ప్రవీణ్, రాజన్న కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఖానాపూర్ మండలంలో..**

ఖానాపూర్ రూరల్, నవంబర్ 17 : జన్నారం మండలంలో శుక్రవారం జరిగిన ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సభకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో ఉప్పు సాయిరాం, అడిదెల మహేం దర్, దాడిశెట్టి రాజారెడ్డి, మహిపాల్, శ్రీనివాస్, చిన్నయ్య, భీమేశ్,



దస్తురాబాద్ : బహిరంగ సభకు తరలివెళ్తున్న నాయకులు, ప్రజలు

రాజేశ్వర్, స్వామి, నవీన్ చారి, పడాల పెద్దన్న, సంతోష్, రవి పాల్గొన్నారు.

**పెంబిలో..**

పెంబి, నవంబర్ 17 : మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, ప్రజ ప్రతినిధులు, అధికారులు బారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, సర్పంచ్‌లు, ప్రజలు పాల్గొన్నారు

**ఉట్నూర్‌లో..**

ఉట్నూర్/ఉట్నూర్ రూరల్, నవంబర్ 17 : మంత్రి కేటీఆర్ సభకు ఉట్నూర్ పట్టణం నుంచే కాకుండా చుట్టు పక్క గ్రామాల కార్యకర్తలు భారీగా శుక్రవారం తరలివెళ్లారు. ఉప సర్పంచ్ కోల సత్యం, భూమన్న, దూట మహేందర్, భక్తు రాజన్న, మక్బుల్, రాజమణి, బబిత, పోసక్క, ముంజం గంగేశ్వర్, వసంత్, గంగరాజు, దూట మహేందర్, రాజ మణి, పోషవ్వ, బబిత, రవి, సిద్ధిఖీ, మల్లయ్య, ప్రవీణ్, క్రాంతి ఉన్నారు.

**దస్తురాబాద్‌లో..**

దస్తురాబాద్, నవంబర్ 17 : మంత్రి కేటీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా నాయకులు, ప్రజలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.



ఉట్నూర్ : నినాదాలు చేస్తున్న నాయకులు



కడెం: బహిరంగ సభకు తరలి వెళ్తున్న నాయకులు, ప్రజలు

ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**కడెంలో..**

కడెం, నవంబర్ 17 : జన్నారంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జొన్నల చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదిరులు ఉన్నారు.